# భద్రాచల దేవస్థాన 250కిలోల వడ్లకు పూజలు


2 లక్షల మంది భక్తులకు ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నాము

సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు



తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
మంగళవారం 25 ఫిబ్రవరి 2025
పేజీలు-18

# అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు



అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు

ఈడబ్ల్యూఎస్ ధ్రువీకరణ పత్రం కోసం

మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తులు

*అగ్రవర్ణాల పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. ఈ రిజర్వేషన్ పొందడానికి వారు ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్లీ వీకర్ సెక్షన్) ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. తెలంగాణలో కళాశాలల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు ముందుగానే ఈ ధ్రువపత్రం తీసుకుంటే ప్రవేశాలకు సులువుగా ఉంటుంది. దీంతో అనుకున్న సమయంలో కాలేజీల్లో ప్రవేశాలు పొందవచ్చు.*

2

# స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఉత్సవాలు

- ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం
- ఎత్తయిన గుట్టపై వెలసిన ఆలయం
- మూడు రోజులపాటు శివరాత్రి జాతర ఉత్సవాలు
- వివిధ మండలాల నుండి భారీగా తరలి రానున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ చైర్మన్ ఆది వేణుగోపాల్



## ప్రయాగ్రాజ్ అయోధ్యను దర్శించుకున్న
# హోలియా దాసరి మిత్ర బృంధం

పట్టణానికి చెందిన జహీరాబాద్ కాంగ్రెస్ ఎక్స్ యూత్ ప్రెసిడెంట్ దాసరి మ్యాకల్లీ రాములు వారి మిత్ర బృందం కలిసిన హోలియా దాసరితో కలిసి ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళను సందర్శించి పుణ్యస్నానాల ఆచరించడం జరిగింది.



## అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు

అగ్రవర్ణాల పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. ఈ రిజర్వేషన్ పొందడానికి వారు ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్లీ వీకర్ సెక్షన్) ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. తెలంగాణలో కళాశాలల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు ముందుగానే ఈ ధ్రువపత్రం తీసుకుంటే ప్రవేశాలకు సులువుగా ఉంటుంది. దీంతో అనుకున్న సమయంలో కాలేజీల్లో ప్రవేశాలు పొందవచ్చు.

మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు : ఈడబ్ల్యూఎస్ ధ్రువీకరణ పత్రం కోసం సమీప మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థి ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, రేషన్ కార్డు, ఐటీ పత్రాలు, అఫిడవిట్ జతచేసి రూ.45 చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను సంబంధిత ఆర్ఐ, తహసీల్దార్లు విచారించి ఇస్తారు. అర్హులని తేలితే ఈడబ్ల్యూఎస్ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారు. ఈ పత్రం జారీ చేసినప్పటి నుంచి సంవత్సరం వరకే చెల్లుబాటవుతుంది.

అర్హులు ఎవరంటే

కుటుంబ సభ్యుల మొత్తం ఆదాయం అంటే తల్లిదండ్రులతో పాటు ఆ ఇంటిలో 18 ఏళ్లకు పైబడిన వారి ఆదాయం ఏడాదికి రూ.8 లక్షలలోపు ఉండాలి.

5 ఎకరాల కంటే తక్కువ భూమి ఉండాలి.

నివాసం ఉండే ఇల్లు వెయ్యి చదరపు అడుగుల కంటే తక్కువ ఉండాలి.

మున్సిపాలిటీలు/ కార్పొరేషన్‌లలో ఇంటి స్థలం ఉంటే అది 100 గజాల కంటే తక్కువ ఉండాలి. అదే ఇంటి స్థలం గ్రామీణ ప్రాంతాల్లో ఉంటే 200 గజాల కంటే తక్కువ ఉండాలి.

## ఆస్తి కోసం సోదరుడి హత్య

**కరీంనగర్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడకు చెందిన జంగిలి బసవయ్యకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. అందరికీ వివాహాలయ్యాయి. బసవయ్య కుమారుడు శ్రీనివాస్ ఆర్టీఏ ఏజెంట్‌గా పనిచేసేవాడు. మరో కుమారుడు గతంలోనే మరణించాడు. ముగ్గురు కూతుళ్లల్లో పెద్ద కుమార్తె భారతపు వరలక్ష్మి భర్త చనిపోవడంతో 22 ఏళ్లుగా పుట్టింట్లోనే తండ్రి దగ్గర ఉంటోంది. చిన్న కుమార్తె వొడ్నాల శారద కూడా భర్తను వదిలేసి తండ్రి వద్దే పుట్టింట్లో ఉంటోంది. ఈ ఇద్దరు బసవయ్యకున్న ఆస్తిలో భాగంగా ఇంటిపక్కనే ఉన్న వంద గజాల స్థలాన్ని తమకివ్వాలని తండ్రిని బలవంతం చేస్తున్నారు. కానీ, వందగజాల భూమిని కొడుకు శ్రీనివాస్‌కే రాసిస్తానని తండ్రి చెప్పడంతో.. అప్పట్నుంచీ గొడవ మొదలైంది. దాంతో వరలక్ష్మి, శారదా ఇద్దరూ కలిసి కోర్ట్ మెట్లెక్కారు. ఇప్పటికే ఈ కేసు కోర్టులో నడుస్తోంది.శ్రీనివాస్ ప్రస్తుతం హనుమాన్ వాడలో కిరాయి ఉంటుండగా.. ఆదివారం వేళ తల్లిదండ్రులను చూడ్డానికి పోచమ్మవాడలోని సొంత ఇంటికి వచ్చాడు. తండ్రితో మాట్లాడుతున్న క్రమంలో వరలక్ష్మి, శారదా కూడా మధ్యలో ఎంటరయ్యారు. దాంతో భూమి విషయంలో మాటామాటా పెరిగింది. ఇద్దరు చెల్లెళ్లు కట్టెలందుకుని రోడ్డుమీదకు ఈడ్చి శ్రీనివాస్‌ను చితకబాదారు. దాంతో తలపైన గాయాలైన శ్రీనివాస్ అక్కడికక్కడే మూర్ఛబోగా? ఆసుపత్రికి తరలించారు. కానీ, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందడంతో ఈ ఘటన జగిత్యాలలో సంచలనంగా మారింది.పోచమ్మవాడలో ఉన్న వందగజాల స్థలం విలువ సుమారు 20 లక్షల వరకూ ఉండొచ్చునేమో. కానీ, నిత్యం కలిసుండే ఒకే కుటుంబంలో పట్టువిడుపుల్లేకుండా? కాంప్రమైజ్ అవ్వకుండా? ఒకరినొకరు అర్థం చేసుకునే పరిస్థితుల్లేకుండా నిత్యం గొడవ పడటం

## ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి:

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.

ఎండల తీవ్రత, జాగ్రత్త చర్యలపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో నీటిని కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువసార్లు నీళ్లు తాగేలా చూడాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని, కేంద్రాలకు వచ్చే వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని అన్నారు. వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి నిమ్మరసం అందించాల్సిందిగా నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ నిలిపివేయాల్సి వస్తే ఉదయం, సాయంత్రం వేళలో మాత్రమే నిలిపివేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. వేసవిలో మొక్కలకు మల్చింగ్ చేసి సంరక్షించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలు ఏమి చేయాలో ఏమి చేయకూడదో సూచించే పోస్టర్లను జన సందోహం ఉండే ప్రాంతాల్లో అతికించాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ బస్సులో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కిట్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత కారణంగా మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పడితే 108కి కాల్ చేయాలన్నారు. ప్రజలు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, మసాలా పదార్థాలు తగ్గించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, అందుబాటులో ఉండాలని అన్నారు.

# కార్మికుల సంక్షేమంపై రేవంత్ ఆరా

**మహబూబ్ నగర్ :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ఘోర ప్రమాదం గురించి దేశమంతా చర్చించుకుంటోంది. అయితే, ఇంతటి భారీ టన్నెల్‌ను తవ్వే టన్నెల్ బోరింగ్ మెషీన్ ఎలా ఉంటుంది? టన్నెల్ కోసమే తయారుచేసిన ఈ మెషీన్ స్వరూపం ఎలా ఉంటుంది? ఇప్పుడు ఇవే అంశాలు కీలకం. టన్నెల్‌లో జరిగిన ప్రమాదానికి ఆ బోరింగ్ మెషీన్ కూడా దెబ్బతిన్నదని అంటున్నారు. అసలు టన్నెల్ బోరింగ్ మెషీన్ ఎలా ఉంటుందో చూద్దాం..శ్రీశైలం కొండను తవ్వుతున్న బోరింగ్ మెషీన్ అటూఇటూగా ఇలాగే ఉంటుంది. ఎస్ఎల్‌బీసీ భూగర్భాన్ని తొలిచేస్తూ, టన్నెల్‌ను నిర్మించడంలో బాహుబలి వంటి ఈ బోరింగ్ మెషీనే కీలకం. శ్రీశైలం దగ్గర దోమలపెంటలో ఉన్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణానికి వాడుతున్న అర్థచంద్రాకారంలో ఉన్న సిమెంట్ దిమ్మెలు ఇవే. వీటిని ఉపయోగించి సొరంగాన్ని వృత్తాకారంగా ఇలా పకడ్బందీగా నిర్మిస్తున్నారు. 10 మీటర్ల వ్యాసంతో ఉన్న టన్నెల్ నిర్మించాలంటే, ఈ కొండల్లోని శిలలను తవ్వాలి. ఇది మనుషులు చేసే పనికాదు. భారీ యంత్రాలను ఉపయోగించి తవ్వాలి. అయితే ఇవి మార్కెట్లలో లభించేవి కావు. తవ్వాల్సిన టన్నెల్ కోసం, అక్కడి భూమి, శిలలు వంటి భౌగోళిక స్వరూపానికి తగ్గట్లుగా టన్నెల్ బోరింగ్ మెషీన్‌ను ప్రత్యేకంగా తయారు చేయాల్సి ఉంటుంది.బోరింగ్ మెషీన్ ఇలా భారీ పైప్‌లా ఉంటుంది. ఇది కొండను తొలుస్తుంది. అతి భారీ నిర్మాణంతో ప్రత్యేకంగా రూపొందించిన ఈ బోరింగ్ మెషీన్ ముందున్న బ్లేడ్స్- బండరాళ్లు, మట్టిని తొలుచుకుంటూ ముందుకు వెళుతుంది. ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ ఇన్‌లెట్ పాయింట్



నుంచి 14 కిలోమీటర్ల వరకు ఇలాంటి యంత్రమే తవ్వింది. ఈ బోరింగ్ మెషీన్ కొండను తొలుస్తున్న సమయంలో వచ్చే మట్టిపెళ్లలు, బండరాళ్లను ఇలాంటి కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తారు. మట్టిని బయటకు పంపించిన తర్వాత, టన్నెల్‌ని నిర్మించడానికి ప్రత్యేకంగా సిమెంట్ బ్లాక్స్‌ను తయారుచేస్తారు. ఆ సిమెంట్ బ్లాక్స్‌ను ఇలా టన్నెల్‌కు కవచంగా ఫిట్ చేస్తారు. తద్వారా భూ ఉపరితలం నుంచి వచ్చే ఒత్తిడిని ఈ సిమెంట్ బ్లాక్స్ తట్టుకునేలా నిర్మాణం సాగుతుంది. అలాగే భూమి పొరల నుంచి లీక్ అయ్యే నీటిని ఇవి అరికడతాయి. నీటి ఊట వల్ల ఈ సొరంగం దెబ్బతినకుండా ఈ సిమెంట్ బ్లాక్స్ రక్షణ కవచంగా నిలుస్తాయి.

# డీఈఓ కి వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేసిన సురేష్ మహారాజ్

- ప్రభుత్వ ఉపాధ్యాయులు అక్రమ వ్యాపారస్తులుగా మారినారు
- ఉపాధ్యాయులు పిల్లలకు విద్యాబుద్దులు నేర్పాల్సిన వారు రియల్ ఎస్టేట్ దందా కొనసాగిస్తున్నారు
- పిల్లలు ఏమైపోతే మాకెందుకు మాకు పైసలు సంపాదన కావాలి అన్నట్టుగా ఉపాధ్యా యులు ఉన్నారు
- ఉపాధ్యాయులు ఆడిందే ఆట పాడిందే పాట



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 24:**

అలంపూర్ నియోజకవర్గ ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన సురేష్ మహారాజు,గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ విధులకు వ్యతిరేకంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యంచేస్తున్నారని సురేష్ మహారాజ్ జిల్లా విద్యా అధికారి డీఈవో కార్యాలయంలో సూపరిం టెండెంట్ రామకృష్ణ కి ఫిర్యాదు అందజేశారు. అనంతరం సురేష్ మహారాజ్ మాట్లాడుతూ. ఫిర్యాదులో పేర్కొన్న విషయాలు ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ ఉద్యోగ పరిమితులను ఉల్లంఘించివ్యాపారాలలో పాల్గొంటున్నారు. సిసిఎస్ కండక్ట్ రూల్స్,1964 - రులే 15 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు వ్యాపారం చేయరాదు.ఐపీసీ సెక్షన్ 168 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల వ్యాపార లావాదేవీలు నేరంగా పరిగణించబడతాయి విద్యార్థులకు పూర్తి సమయం కేటాయించకుండా వ్యాపారాలకు ప్రాధాన్య ం ఇస్తున్నారు. అక్రమ సంపాదనను భాగస్వాముల పేర్లపై దాచుతూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను ఎగ్గొడుతున్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు లక్షల రూపాయల జీతాలు తీసుకుంటూవిద్యార్థులకు సమర్థమైన బోధన అందించ కుండా వ్యాపారాల్లో పాల్గొనడం సరికాదు విద్యార్థుల భవిష్యత్తు ను నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసు కోవాలని డీఈఓని కోరుతున్నాను మరియు విద్యా రంగంలో అవినీతిని అరికట్టాలంటూ ప్రజల డిమాండ్.

# డబుల్ బెడ్రూం కాలనీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

-కలెక్టర్, ఎమ్మెల్యేకు కాలనీవాసుల వినతి



**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**

వనపర్తి జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయా కాలనీల ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మర్రికుంట నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డబుల్ బెడ్రూం లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్రూం కాలనీ నాయకులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, సాయిలీల, సుజాత, సింగోటి, వజ్రాల రమేష్, రఘుచారి, బి.రాము, తోట బాలరాజు లు మాట్లాడుతూ అప్పాయిపల్లి, పీర్లగుట్ట, రాజపేట, పెద్దగూడెం, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్య, వీధి దీపాలు, సిసి రోడ్లు, సెప్టిక్ ట్యాంకులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం పేదలకు, రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూం బెడ్ ఇండ్లు కేటాయించింది కానీ వాటికి కనీస సౌకర్యాలు లేక ప్రజలు అనేక అవస్తులు పడుతున్నారని వివరించారు. పెద్దగూడెం గుట్ట ప్రాంతంలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించడం వల్ల వారి ఇండ్లలోకి వన్యప్రాణులు సంచరిస్తున్నాయని, ప్రజలు బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నారని చెప్పారు. పీర్లగుట్ట, పెద్దగూడెం డబుల్ బెడ్రూం కాలనీల్లో ప్రహరీ గోడ నిర్మించాలని, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ రోడ్డులో వీధిలైట్లు లేక రాత్రి సమయంలో ప్రజలు చీకట్లో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని కాలనీవాసులు కలిసి ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన కలెక్టర్, ఎమ్మెల్యే త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమీర్, నిరంజన్, సురేంద్రబాబు, గన్నోజు రవి కుమారాచారి, వినోద్, చందు, సిద్దయ్య, నరేందర్, గొర్ల రమేష్, భూదేవి, రాములమ్మ, తిరుపతయ్య, పెద్ద కాజా, మైను, నూర్ సమద్, నంబి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మండల ప్రభుత్వ పాఠశాలలో ఇక ఏఐ విద్యా..

- ప్రాథమిక పాఠశాల గడిసింగాపూర్ లో ఏఐ తరగతులు
- ప్రారంభించిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి



**పరిగి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఏఐ పాఠ్యాంశాలను సాంకేతికత కూడినటువంటి విద్యను విద్యార్థులకు బోధించడానికి ఏఐ తరగతులను పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల గడిసింగాపూర్ లో వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ ఎంతో ఉపయోగకరమైన ఏఐ విద్యను అందించడానికి ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్నటువంటి విద్యను విద్యార్థులు బాగా నేర్చుకొని మంచి సాంకేతికత కలిగిన విలువైన పాఠ్యాంశాలను, అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఏఐ తరగతులను బోధించడానికి ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, ఏఎంఓ రామ్ మస్తాన్, మండల విద్యాధికారి గోపాల్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వెంకట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులను వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి:జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాసరావు



**గద్వాల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. భూ వివాదాలకు సంబందించిన పిర్యాదులు, కొడుకులు తల్లిదండ్రులు లను చూడక పోవడం,అన్నదమ్ముల మధ్య బాగా పరిష్కార పిర్యాదులు, లైంగిక వేధింపులకు సంబంధించిన పిర్యాదు లు మరియు భర్త వేదింపులకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ పరిశీలించారు. ఫిర్యాదుల పై క్షేత్రస్దాయిలో విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత ఎస్సైలను, సీ.ఐ లను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై.మోగిలయ్య పాల్గొన్నారు.

# మహాశివ రాత్రికి ప్రత్యేక బస్సులు

- డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్



**జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )**

మహాశివరాత్రి సందర్భంగా ఆర్టీసీ జహీరాబాద్ డిపో నుండి ప్రసిద్ధ శైవ క్షేత్రమైన ఝరాసంఘం,ఏడుపాయల వన దుర్గమాత దేవాలయంకు ఈ నెల 25. 02.25 నుండి 28.02.25 వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు జహీరాబాద్ డిపో మేనేజర్ పిఎస్ జాకీర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ బస్ స్టేషన్ నుండి ఝరా సంఘం టెంపుల్కు ఉదయం 06:00 గం.ల నుండి ప్రతీ 15 ని.లకు ఒక బస్సు, ఏడు పాయల వన దుర్గభవాని మాత టెంపులు ప్రతీ 30. ని.లకు ఒక బస్సు చొప్పున మొత్తం 20 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక బస్సులు ప్రత్యేక చార్జితో నడపబడుతా యని అట్టి ప్రత్యేక బస్సులలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు జీరో టికెట్ సౌకర్యం కలదని తెలిపారు. అదే విధంగా శ్రీశైలంకు ప్రతీ రోజూ ఉదయం 7:50 ని.లకు డీలక్స్ బస్సు నడపబడు తున్నదని, ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని బస్సులు అందుబాటులో ఉంచడమైనదని, కావున భక్తులు అందరూ సురక్షితంగా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని, ఉపయోగించుకోవాలని డిపోమేనేజర్ తెలిపారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు



జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )

అష్టతీర్థాల సంగమం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర దేవాలయంలో బ్రహ్మోత్స వాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు శిక్షణ కలెక్టర్ మనోజ్, డిఎల్పీఓ, అమృత, ఎమ్మార్వో తిరుమల రావు, ఎంపీడీవో సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు 100 మంది పారిశుద్ధ్య కార్మికులను, మూడు మండలాలకు చెందిన 40 మంది పంచాయతీ కార్యదర్శులను మూడు టీములుగా ఏర్పాటు చేసి పర్యవేక్షించ నున్నారు. భక్తులకు క్యూలైన్లు మంచినీటి సౌకర్యం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. భక్తుల ఆరోగ్య సమస్యల కోసం స్థానిక వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉత్సవాలలో అధికారులు నిర్లక్ష్యం చేయ వద్దన్నారు. ఇదిలా ఉంటే ఝరాసంగం ఎస్సై నరేష్, కేతకీ ఆలయ కార్య నిర్వహణ అధికారి శివరుద్రపతో కలిసి ఆలయ పరిసరాలను, క్యూలైన్‌లను పరిశీలించి దుకాణా దారులకు పలు సూచనలు చేశారు.

## శ్రీ శైలం తరలిన శివ స్వాములు



అల్లాదుర్గం ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. అల్లాదుర్గం లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో శివ దీక్ష పూర్తిచేసిన సన్నిధానం స్వాములు ఇరుముడి ధరించి సోమవారం శ్రీశైలం బయలుదేరారు. 41 రోజులపాటు నియమ నిష్ఠలతో శివ నామాన్ని స్మరిస్తూ భక్తిశ్రద్ధలతో దీక్ష పూర్తి చేసుకున్న శివ స్వాములు సదానందం గురుస్వామి ఆధ్వర్యంలో 12 మంది శివ స్వాములు ఇరుముడి ధరించి, పూజా కార్యక్రమాన్ని నిర్వ హించి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం పయనమయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భజనలతో, శివ నామస్మరణతో వారికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు బలరాం, శివ స్వాములు రమేష్, దుర్గయ్య, రాఘవేందర్ తదితరులున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మర్కూక్ ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి )



మార్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో సొక్కుల సుగుణమ్మ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందారు, వారికి వైద్యఖర్చుల నిమిత్త ము ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 22 వేల రూపాయల చెక్కు మంజూరు అయింది. సోమ వారం మార్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి (అడ్వకేట్) బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో నాయకులు చాడ బాల్ రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రయాగ్రాజ్ అయోధ్యను దర్శించుకున్న హాలియా దాసరి మిత్ర బృంధం






జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )

పట్టణానికి చెందిన జహీరాబాద్ కాంగ్రెస్ ఎక్స్ యూత్ ప్రెసిడెంట్ దాసరి మ్యాకల్లీ రాములు వారి మిత్ర బృందం కలిసిన హాలియా దాసరితో కలిసి ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళను సందర్శించి పుణ్యస్నానాల ఆచరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 12 పూర్ణ కుంభ మేళాలు పూర్తి అయిన తర్వాత అంటే 144 సంవత్సరాలకు ఒకసారి అలహాబాద్ లో మహా కుంభ మేళా జరుగు తుందన్నారు. కుంభమేళా స్నానానికి దాదాపు 850 ఏళ్లకు పైగా చరిత్ర ఉందాని దీన్ని ఆది శంకరాచార్యులు ప్రారంభించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. పురాణాల ప్రకారం, సాగర మథనం ప్రారంభ మైనప్పటి నుంచి కుంభం నిర్వహించినట్లు చెబుతారు. కొందరు పండితులు దీన్ని గుప్తుల కాలం నుంచి ప్రారంభించినట్లు చెబుతారు. హిందూ పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు కలిసి సాగర మథనం చేశారు. ఈ సమయంలో అనేక రత్నాలు, అప్స రసలు, జంతువులు, విషయం, అమృతం వంటివి బయటి కొచ్చాయి. అయితే అమృతం విషయంలో దేవతలు, రాక్షసుల మధ్య వివాదం తలెత్తింది. ఈ సమయంలో కొన్ని అమృతపు చుక్కలు భూమిపై పడ్డాయి.ఇవి ఎక్కడపడితే అక్కడ కుంభం నిర్వహించారు. ప్రయాగ, నాసిక్, హరిద్వార్, ఉజ్జయినిలో అమృతపు చుక్కలు పడ్డాయని పురాణాల్లో ఉన్నాయన్నారు. కోట్లాది సత్పురుషుల మధ్య స్నానం ఆచరించడం తన జీవితం ధన్యమైందని అన్నారు. అంతే కాకుండా వారణాసి అయోధ్య ఉజ్జయిని మహంకాళేశ్వరం ఓంకారేశ్వర్ ను వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ టీఎంసీ మెంబర్ దాసరి, డి వెంకటేష్, చిట్టెపు బాలరాజ్, నర్సింలు , వెంకటప్ప తాండూర్, బాబు, లోకేష్, బి రవి, మేకల కృష్ణ, ఏ బన్ను, సందర్శించి దర్శించుకున్నారు.

## స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఉత్సవాలు

- ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం
- ఎత్తయిన గుట్టపై వెలసిన ఆలయం
- మూడు రోజులపాటు శివరాత్రి జాతర ఉత్సవాలు
- వివిధ మండలాల నుండి భారీగా తరలి రానున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ చైర్మన్ ఆది వేణుగోపాల్





రాయపోల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:

దౌల్తాబాద్ మండల కేంద్రం లోని శంభు లింగేశ్వర ఆలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అందంగా ముస్తాబు చేశారు. మూడు రోజులపాటు శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయంలోని విగ్రహాలను రంగురంగులతో అలంకరించారు. ఎత్తైన గుట్టపై స్వయంభుగా వెలసిన శంభు లింగేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే దైవంగా ప్రసిద్ధిగాంచాడు. ప్రతి సంవత్సరం శివరాత్రికి మూడు రోజులపాటు జాతర నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ప్రతి ఏటా చేగుంట, గజ్వేల్,సిద్దిపేట, రాయపోల్, తోగుట,మిరుదొడ్డి,రామాయంపేట, హైదరాబాద్ తదితర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. భక్తుల సౌకర్యం ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా అఖండ దీపారాధన గణపతి పూజ, గ్రామదేవతలకు పూజలు, ఆరాధన, ఉమామహేశ్వరి స్వామి కళ్యాణం, ఒడిబియ్యం సేకరించుట, మంగళ వాయిద్యాలతో స్వామివారి ఎదుర్కోలు, ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి శంభు దేవుని గుట్ట వరకు హొమగుంట ప్రతిష్ట.అగ్నిగుండాలు తొక్కుట తోసుకుంటూ. బలిహారం, ఊరేగింపు, జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ తెలిపారు. అన్ని ఏర్పాట్లను పూర్తి చేశాం ఆలయ కమిటీ చైర్మన్ ఆది వేణుగోపాల్ శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి వసతిని ఏర్పాటు చేశాం భక్తుల తాకిడి ఈసారి ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో అందుకు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు కల్పించామని ఆది వేణుగోపాల్ అన్నారు.

## శివ పార్వతి కళ్యాణ మహోత్సవానికి భక్తులు తరలిరావాలి

- చాముండేశ్వరి గురు దత్త పీఠం బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీ రామ్ చరణ్ శర్మ గురూజీ

రాయపోల్ ,దౌల్తాబాద్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:



శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మహా దేవుడి ఆశీస్సులు తీసుకోవాలని చాముండేశ్వరి గురు దత్త పీఠం బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ్ చరణ్ శర్మ గురూజీ అన్నారు. సోమవారం దొమ్మాట, గాజులపల్లి సమీప కైలాసపురంలో నూతనంగా నిర్మిస్తున్న దక్షిణ కాశీ కైలాసేశ్వర ఆలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 న శివరాత్రి పండుగ పర్వదినాన పురస్కరించుకుని ఆలయంలో పార్వతుల కళ్యాణానికి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయన్నారు. ఆలయంలో స్వామికి అభిషేకం, కుంకుమార్చన మహాదేవుడికి, అభిషేకం వంటి పూజలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సకల వసులతో వసతులతో సర్వంగ సుందరంగా ఆలయ కమిటీ సభ్యులు సిద్ధం చేశారన్నారు. కార్యక్రమంలో దొమ్మాట, గాజులపల్లి మాజీ సర్పంచ్ లు కొమర పూజిత వెంకటరెడ్డి, అప్పవారి శ్రీనివాస్, కమిటీ సభ్యులు కుమ్మరి కనకయ్య, షబ్బీర్, సలీం, విష్ణు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల దేవస్థాన 250కిలోల వడ్లకు పూజలు

- 2 లక్షల మంది భక్తులకు ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నాము
- సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు
- కోటి జన్మల పుణ్యమే ఈ గోటి తలంబ్రాలు కార్యక్రమం



రాయపోల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:

భద్రాచలం దేవస్థానం నుండి వచ్చిన 250కిలోల గోటి తలంబ్రాలు వడ్లకు సోమవారం అద్దాల మందిరం వద్ద శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భక్తులకు అందించ డానికి వడ్ల ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ గత సంవత్సరం లక్ష మంది భక్తులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సంవత్సరం 2లక్షల మంది భక్తులను గోటి తలంబ్రాల్లో పాల్గొంటారని వారందరి గ్రామ, గ్రామాన ఒడ్ల ప్యాకెట్లు అందిస్తామని తెలిపారు. భద్రాచలం సీతారాముల కళ్యానాని కి తెలంగాణ రాష్ట్రం నుండి రామకోటి సంస్థ 250కిలోల గోటి తలంబ్రాలు అందిస్తామని తెలిపారు. ముచ్చటగా మూడోసారి అందించడం ఆనందంగా ఉందన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి



రాయపోల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి

విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యతను సాధిస్తారని ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలంలోనిరాంసాగర్ ఎంపీపీఎస్ పాఠశాల లో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు తరగతి గదులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశాల పై దృష్టి సాధించారు. కాగా ఒకరోజు పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా పాఠశాలకు వచ్చి వారి వారి విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈవోగా సాయి తేజ్, ఎం ఈఓగా ధనుష్, ప్రధానోపాధ్యాయురాలుగా నికిత విద్యార్థులు ఉపాధ్యా యులుగా ఒకరోజు విధులు నిర్వహించారు. మిగత ఐదవ తరగతి విద్యార్థులు వృతి బాధ్యతలను తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పరీక్షల సమయంలో సెల్ ఫోన్లకు టీవీలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల కలలను నెరవేర్చాలని ఎంఈఓ సత్య నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు విజయ, ఉపాధ్యాయులు సుధాకర్ శ్రీకాంత్ రెడ్డి లావణ్య సిఆర్పి స్వామి గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్



- మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టుల నిరసన



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి )

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టి డబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ జర్న లిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయి. అనేక ఓడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకు లీడుస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్, హెల్త్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కోశాధికారి బెలిదే అశోక్ మాట్లాడు తూ ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసు కోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి జి రోజా రాణి మాట్లాడుతూ మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తదనంతరం ప్రతినిధి వర్గం మేడ్చల్ జిల్లా అదరపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహ యాదవ్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు గడ్డమీద అశోక్, మల్కాజ్గిరి అధ్యక్షులు పబ్బు మల్లేష్ గౌడ్, ఉప్పల్ అధ్యక్షులు గంజి కృష్ణ, కూకట్ పల్లి నాయకులు కట్టెల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుంచి దాదాం 120 మంది జర్నలిస్టులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టభద్రుల హక్కుల కోసం బిజెపి అభ్యర్థి సి అంజిరెడ్డి ని గెలిపిద్దాం





జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి సి అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జహీరాబాద్ పట్టణం హమాలీ కాలనీలో ప్రచారం నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ మాత్రమే విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తోంది. పట్టభద్రుల సమస్యలపై బిజెపి ప్రభుత్వమే సమర్ధ వంతమైన విధానాలను అమలు చేస్తోంది. అందుకే పట్టభద్రుల మెరుగైన భవిష్యత్తు కోసం, వారి హక్కులను కాపాడేందుకు, ఉత్తమ నాయకత్వాన్ని అందిం చేందుకు. ఈ కార్యక్రమంలో గొల్ల భాస్కర్, సుభాష్ రెడ్డి నౌబాద్ జగన్, పూల సంతోష్, పాలింకర్, సంతోష్ అప్పం శ్రవణ్ జీవన్ మహేష్ ఉప్పల శ్రీకాంత్, మురళి, విలాస్, చిరంజీవి, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు



జగదేవపూర్: ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి)

ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలం లోని తిగుల్, జగదేవపూర్, మనిగడప, చాట్లపల్లి, దౌలా పూర్, పీర్లపల్లి గ్రామాల్లో శివాలయాలు, మల్లన్న దేవాలయాలు జాతర ఉత్సవాలకు ముస్తాబు అయ్యాయి. తిగుల్ గ్రామంలో పార్వతి పరమేశ్వర ఆలయంలో మూడు రోజులపాటు ఉత్సవాలు జరుగు తాయి. బుధవారం అమ్మవారి కల్యాణోత్సవం, గురువారం ఎడ్ల బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. అలాగే జగదేవపూర్ లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు కొన సాగుతాయి. మంగళవారం జెండా ఆవిష్కరణ, సాయంత్రం గంగ తెప్ప, బుధవారం స్వామివారి కల్యాణోత్సవం, ఒగ్గు కథ గురు వారం అగ్నిగుండాలు, ఎడ్లబండ్ల ఊరేగింపులు, అన్నదాన కార్య క్రమాలు చేపడతారు. మహాశివరాత్రికి మండలంలోని వివిధ గ్రామా ల్లో ఉన్న శివాలయాలకు రంగులు వేసి జాతర ఉత్సవాలకు ఆలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయాల నిర్వహకులు తెలిపారు.

# మహిళలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

- చేవెళ్ల మండల ఏపిఎం శోభ రాణి
- మహిళా సంఘాలకు పౌష్టిక ఆహారం పై శిక్షణ కార్యక్రమం

చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):

ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం తీసుకోవాలని దానితోనే ఆరోగ్యానికి మేలు అని ఏపీఎం శోభారాణి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఫుడ్ న్యూట్రిషన్ హెల్త్ వాష్ పైన వివోఏ, వివో, ఆరోగ్య కమిటీ సభ్యులకు మహిళ సంఘాల సభ్యులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీవో శోభారాణి హాజరై మాట్లాడుతూ... మహిళలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఆకుకూరలు పప్పు ధాన్యాలు గుడ్లు, పాలు పిండి పదార్థాలు పండ్లు రోజు తినే ఆహారంలో ఉండేలా చూసుకోవాలి.



వెయ్యి రోజుల ప్రణాళిక గర్భవతి అయిన మొదలు రెండు సంవత్సరాల వరకు జాగ్రత్తలు పాటించాలి. మరుగుదొడ్డికి వెళ్ళినప్పుడు, అన్నం తినే ముందు బయట నుండి ఇంటికి వచ్చినప్పుడు తప్పనిసరిగా ఆరు పద్ధతులలో చేతులు కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షురాలు సిసిఓ సాగర్, అకౌంటెంట్ ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వద్దు పర్యావరణ ముద్దు

-కుంభమేళా ప్రయోగరాజ్ త్రివేణి సంగమం నుండి పవిత్రమైన జ లాల ను 50 మిల్లీమీటర్ల చొప్పున బాటలు తయారుచేసి 1500 మంది భక్తులకు జిల్లా పరిషత్ హై స్కూల్ సూరారం విద్యార్థులకు భక్తులకు పంపిణీ చేశారు



(కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి )

కుంభమేళా ప్రయోగరాజ్ త్రివేణి సంగమం నుండి పవిత్రమైన జ లాల ను 50 మిల్లీమీటర్ల చొప్పున బాటలు తయారుచేసి 1500 మంది భక్తులకు జిల్లా పరిషత్ హై స్కూల్ సూరారం విద్యార్థులకు భక్తులకు అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని చూసినటువంటి ప్రజలు రవీందర్ పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్తను కొనియాడం ప్రజలు అర్పించడం చాలా సంతోషం వ్య క్త చేసినారు.

## చేవెళ్ల మున్సిపాలిటీలో కందవాడ పల్గుట్ట గ్రామాలు చేర్చొద్దు

- కందవాడ పలుగుట్ట గ్రామస్తులు
- మున్సిపల్ లో కలపొద్దని కలెక్టర్ కు వినతిపత్రం



చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మున్సిపల్ లో కందవాడ పలుగుట్ట గ్రామపంచాయతీలను కలపవద్దని గ్రామ పంచాయతీలుగా కొనసాగించాలని ఆయా గ్రామస్తులు అన్నారు. కందవాడ పల్గుట్ట గ్రామస్తులు 3100 మంది యొక్క అభిప్రాయం మేరకు సంతకలతో కూడినటువంటి వినతి పత్రాన్ని సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణ రెడ్డి వినతి పత్రం అందజేశారు. అలాగే పంచాయతీ రాజ్ కమిషనర్, రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్ చేవెళ్ల మున్సిపాలిటీలో కలపడం వల్ల గ్రామస్తులు ఉపాధి హామీ పథకాన్ని కోల్పోతారని విన్నవించుకున్నారు. అలాగే మా గ్రామాలు వ్యవసాయ ఆధారిత గ్రామాలు అని తెలిపారు. కావున మా గ్రామాలను చేవెళ్ల మున్సిపాలిటీలో కలుపుద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ కావాలి రవీందర్ దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, నడిపెల్లి నరసింహులు (మాజీ సర్పంచ్), మల్ గారి బుచ్చిరెడ్డి, దేవులపల్లి జంగారెడ్డి, దేవులపల్లి పాండురంగారెడ్డి, మల్గారి మల్ రెడ్డి, గూడెపు చిల్మల్ రెడ్డి, నారగూడెం మల్లికార్జున్, నడిపెల్లి శ్రీశైలం, మల్ గారి శివకుమార్ రెడ్డి, మల్గారి సుధాకర్ రెడ్డి, పులగుర్ల మధుసూదన్ రెడ్డి, దేవులపల్లి మధుసూదన్ రెడ్డి కందవాడా గ్రామస్తులు, కుర్వ మల్లేష్, అరుణ్ కుమార్, సత్తయ్య గౌడ్, కమ్మరి కుమార్, దేవదాస్, నర్సింలు, శేరి సాయి కిరణ్ రెడ్డి, మొదంపల్లి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ప్రారంభమైన కీసర గుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలు

కీసర,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)

తెలంగాణ సుప్రసిద్ధ శైవ క్షేత్రం కీసర గుట్ట భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం నిర్వహించిన మొదటి రోజు పూజ కార్యక్రమాలకు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.సోమవారం నుంచి వచ్చే నెల మార్చి 1వ తేదీ వరకు ఆరు రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి పర్యవేక్షణలో జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజైన సోమవారం నాడు పూజ కార్యక్రమాలను వేదపండితులు మారుతి సత్యనారాయణశర్మ, గణపతి శర్మ, బాల్‌రాంశర్మ, మోత్కురి రవిశర్మలు ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, ఋత్విక్ వరణం, అగ్ని ప్రతిష్టాపన భేరిపూజ, ధ్వజారోహణ, ద్వాత్రింశతి రాగాలాపన, హారతి, మంత్ర పుష్పం, పరాకస్తవం, తీర్థ ప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలను అత్యంత వైభోపేతంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ-పద్మ దంపతులు పాల్గొన్నారు. మొదటి రోజు పూజ కార్యక్రమం అనంతరం దేవస్థానానికి ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రదేశంలో ఆలయ చైర్మన్ తటాకం



నారాయణ శర్మ వేదపండితులతో కలిసి యాగశాలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ యాగశాల్లో సోమవారం నుంచి వచ్చే నెల మార్చి 1వ తేదీ వరకు కీసరగుట్టలోని టీటీడీకి చెందిన వేద విద్యార్థులు వేద మంత్రోచ్ఛరణతో యాగ ప్రవేశం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహ అధికారి సుధాకర్ రెడ్డి, ఫౌండర్ ట్రస్ట్ కుటుంబ సభ్యులు,ఆలయ పాలకమండలి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసింది

- కెసిఆర్ ప్రభుత్వమే మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :

అబద్దాల హామీలు ఇచ్చి, తప్పుడు ప్రచారాలతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని సర్వనాశనం అయిందని అందుకే ప్రజలు కెసిఆర్ ప్రభుత్వం మళ్ళీ రావాలని బిఆర్ఎస్ లో చేరుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గంలోని బాలానగర్ డివిజన్ లో గిరి సాగర్, రాజు సాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు మధు ఆధ్వర్యంలో వందమంది యువకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. యువకులందరికి




ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన 14 నెలల్లో నియోజకవర్గానికి మొండిచేయ్యే చూపిందని ఎమ్మెల్యే అన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తామని మహిళలకు రెండు వేల ఐదు వందలు, పెన్షన్లు 4వేలు రూపాయలు అందిస్తామని తప్పుడు వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయని అందుకే కాంగ్రెస్ పార్టీ యువకుల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మధు మాట్లాడుతూ ఏదో జరుగుతుంది కాంగ్రెస్ ఎంతో అభివృధి చేస్తారని ఊహించమని కానీ మాటలకే పరిమితమయ్యారు తప్ప కాంగ్రెస్ పార్టీ అభివృధి చేయలేదని తేలిపోయిందని అందుకే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృధి చెందాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని మధు అన్నారు.

# మాయమాటలు చెప్పి ఇంకెంతకాలం అమాయక ప్రజలను మోసం చేస్తావ్

**- ఎమ్మెల్యే పై కూకట్ పల్లి కాంగ్రెస్ నేతల ఆగ్రహం**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :**
మాయమాటలు చెబుతూ కూకట్ పల్లి నియోజకవర్గం అమాయక ప్రజలను ఇంకా ఎంతకాలం మోసగిస్తావు, ఇక నీ మోసాలు, ఆటలు సాగనీయకుండా అడుగడుగునా అడ్డుపడుతూ అమాయక ప్రజలను మేల్కొలిపే కార్యక్రమాలను చేపడతామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యనేతల సమావేశంలో నేతలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, కూకట్ పల్లి మున్సిపల్ కౌన్సిల్ మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య మాట్లాడుతూ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలానగర్ డివిజన్ కు చెందిన అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు చెప్పుకుంటున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని, కేవలం నలుగురు కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారని స్పష్టం చేశారు. పుట్టపాక మధు ఇటీవలే చిల్లర దందాలు చేస్తూ, స్థానిక గుడిసె వాసుల వద్ద నుండి పెద్ద మొత్తంలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని, ఇలాంటి చర్యలు కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తెస్తాడని ముందుగానే గ్రహించి కాంగ్రెస్పార్టీ నుండి తొలగించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆటలు సాగవని తొలగించడంతోనే నలుగురిని వెంటేసుకుని పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేరుతున్నట్లు ప్రకటించుకున్నాడని ఎద్దేవా చేశారు. దీనికి ఎమ్మెల్యే సమర్థించి చిల్లరగాళ్లను సంకనెక్కించు కుని ఓ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు మీడియాలో ప్రకటించు కోవడం తప్పా ఇంకొకటి లేదని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వాళ్లకే మళ్ళీ బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు అదే కార్యకర్తలకు మళ్ళీమళ్ళీ గులాబీ కండువా కప్పిన దౌర్భాగ్య పరిస్థితి ఇంకొకటి ఉండదని వ్యంగ్యంగా విమర్శించారు. ఎమ్మెల్యేకు ఇంతటి దౌర్భాగ్య పరిస్థితిపట్టడం ఆలోచించదగ్గ విషయమని అన్నారు. కార్పొరేట ర్లు వెంటేసుకుని బొందలగడ్డలు తిరుగుతున్న ఎమ్మెల్యేకు రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కార్పొరేటర్ల ను బొంద పెట్టే పరిస్థితి వస్తుంది కాచుకో అంటూ సవాల్ విసిరారు. నియోజక వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే అవి సరిపోవట అని తీవ్రంగా ఆగ్రహించారు. అభివృద్ధికి నిధులు కావాలా లేక సరిపోతలేవని సాకు చెప్పడం ఒక్కటే ఎమ్మెల్యే నేర్చు కున్నాడని అన్నారు.

# నారాయణ పాఠశాలలో చూపర్లను ఆకట్టుకున్న విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన

**- విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేందుకే విజ్ఞాన ప్రదర్శన**
**- ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసించిన డీజీఎం గోపాల్ రెడ్డి**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :**
ప్రతి ఒక్క విద్యార్థిలో ఒక్కొక్క ప్రతిభ ఉంటుందని వారి ప్రతిభను వెలికి తీసేందుకే విజ్ఞాన ప్రదర్శన నిర్వహించామని డీజీఎం వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి అడ్డగుట్ట లోగల నారాయణ బ్రాంచ్ స్కూల్‌లో సోమవారం జరిగిన విజ్ఞాన ప్రదర్శన విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా నిలిచింది. ఈ విజ్ఞాన ప్రదర్శనకు బిజిఎం వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మా విద్యా సంస్థ ఆధ్వర్యంలో గొప్ప శాస్త్ర ఆసక్తిని పెంపొందించేందుకు, విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా సైన్స్ ఫెయిర్ (విజ్ఞాన ప్రదర్శన) నిర్వహించామన్నారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ స్వీయ పరిశోధనల ద్వారా రూపొందించిన ప్రయోగాల నమూనాలు, నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారని అన్నారు. నూతన శక్తి వనరులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనలు వంటి విభాగాలలో వినూత్నమైన ప్రాజెక్టులను ప్రదర్శిం చారని తెలిపారు. ఏజీఎం వేణుగోపాలరావు, స్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు శుభ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యాదవులంతా ఐక్యమత్యంతో ముందుకు నడవాలి

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. కులగనణ, (42)% బిసి రిజర్వేషన్ చట్టబద్ధత చేపడుతున్న తరుణంలో యాదవ కుల బాంధవులతో వివిధ జిల్లాల నుండి, హైదరాబాద్ లోని జంట నగరాల నుండి యాదవ బంధువులతో పెద్దఎత్తున కుల గణన మరియు (42)% బీసీ రిజర్వేషన్ చట్టబద్ధత చేపట్టడం జరిగింది బీసీల పాలిట బాంధవుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కొనియాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద(2)వ సామాజిక వర్గముగా అయినటువంటి యాదవులకు ఈ రిజర్వేషన్ వలన విద్య, వైద్య, ఉద్యోగ సామాజిక ఆర్థిక రాజకీయంగా రంగాలు ఈ రిజర్వేషన్ వల్లే సాధ్యమవుతాయని యాదవ పెద్దలు తెలియజేశారు. అనంతరం మల్లికార్జున కర్గే, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ తదితర జిల్లా అధ్యక్షులు, సభ్యులు, మహిళ అధ్యక్షురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మబండ మండల పరిషత్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సందర్శించారు. సోమవారం పాఠశాలలో ని ఏ1వన్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్ ను జిల్లా విద్యాధికారి విజయ కుమారితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. సిలబస్ వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు చదువు గొప్పతనం వివరించి, వారిలో ఆత్మస్థైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ, పిఎస్ హెడ్మాస్టర్ అనుసూయ, ఏ ఎం ఓ రవీందర్ రాజు, ఏఏపిసి స్కూల్ చైర్మన్ దుర్గాభవాని, ఉపాధ్యాయులు మోహన్ రావు, సీతాలక్ష్మి, సిద్దయ్య, విటల్ గౌడ్, శ్రీనివాస్, కిరణ్మయి, విజయలక్ష్మి, సుధారాణి, గోవిందు, గొడుగు శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాబ్రికేషన్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన

**- శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**



**కూకట్ పల్లి, జనవరి 24 (ప్రజా జ్యోతి) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరియాలో భాష ఖాన్ ఫ్యాబ్రికేషన్ లో ప్రవీణ్, అనే కార్మికుడు ఫ్యాబ్రికేషన్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష ఖాన్ దగ్గర చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల కార్మికుడు ప్రవీణ్‌కు రావలసిన వేత్తనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడం తో ఫ్యాబ్రికేషన్ వర్క్ విధులకు వెళ్లడం మానేశాడు. మొత్తం రావాల్సిన వేతనం 25,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి. భాష ఖాన్ ను ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోక పోవడంతో విసుగు చెందిన కార్మికుడు ప్రవీణ్ తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి. భాష తో పలుమార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం వేతనం, 25,000/- వేల రూపాయలు ఇప్పించాడు. ఫ్యాబ్రికేషన్ కార్మికుడు ప్రవీణ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

## పెంజర్లలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఘన స్వాగతం..!

- ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



నందిగామ, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ శాలువా పూల మాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసీ చల్లా వంశీచందర్ రెడ్డి, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

- ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి
- చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ



చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):

ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ అన్నారు. సోమవారం చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు ఫిర్యాదులు స్వీకరించామని తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలకు సూచించారు. ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య ఆర్డీవో కార్యాలయ ఇన్చార్జి రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఘన స్వాగతం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సత్కారం

నందిగామ, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):



తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామం లో 200 ఏళ్లనాటి స్వయంభు శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ పునర్నిర్మాణం ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నందిగామ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగ నరసింహ, కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, రంగాపూర్ రవీందర్ గౌడ్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా సదస్సుకు హైదరాబాద్ ఆతిథ్యం

- ఇది ప్రగతిశీల మహిళా నాయకుల సాధికారత వేదిక
- ఈ సదస్సు ఈనెల 28, మార్చి 1వ తేదీలలో..
- భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ సహకార పథకం సహకారం
- జీడీపీలో 13.5 నుంచి 15 శాతం వరకు మహిళా వ్యాపారుల వాటా



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):

మహిళా వ్యాపారులకు కొత్త అవకాశాలు అందించడమే లక్ష్యంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (సీఓడబ్ల్యుఈ) ఆధ్వర్యంలో ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (డబ్ల్యుఐఎస్ఈ), బీ2బీ ఎక్స్‌పో 2025 ఫిబ్రవరి 28, మార్చి 1వ తేదీలలో గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో నిర్వహించనున్నట్లు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ జాతీయ అధ్యక్షురాలు లలితా ఆలూరి తెలిపారు. ఈ సదస్సు వివరాలు తెలిపేందుకు హైదరాబాద్ గ్రీన్ ల్యాండ్స్ లో ఉన్న ది ప్లాజా హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పర్యావరణ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ హాజరు కానున్నారని చెప్పారు. ఇది ఒక విశిష్టమైన కార్యక్రమం అన్నారు. ఇది మహిళా పారిశ్రామికవేత్తలకు నెట్‌వర్కింగ్, సహకారానికి ఒక వేదికను అందిస్తుందన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌కు పరిశ్రమ నిపుణులు,విధాన నిర్ణయాధికారులు, అంతర్జాతీయ వాణిజ్య ప్రతినిధులు, మహిళా వ్యాపారవేత్తలు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సదస్సు ప్రధానంగా వివిధ రంగాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం, స్థిరమైన వ్యాపార వృద్ధికి దోహదపడటాన్ని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌కు భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ సహకార పథకం ద్వారా నిధులు లభించాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా పారిశ్రామికవేత్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు నేతృత్వంలోని సంస్థలు ఎంఎస్ఎంఈ రంగంలో 20 శాతం వాటాను కలిగి ఉన్నారన్నారు. దేశవ్యాప్తంగా 23 శాతం మందికి పైగా ఉద్యోగ అవకాశాలు అందిస్తున్నారని చెప్పారు. దేశ జీడీపీలో 13.5 నుంచి 15 శాతం వరకు వాటాను కలిగి ఉన్నారన్నారు. ఈ ఈవెంట్ థీమ్ 'ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, క్రాస్-బోర్డర్ కోలాబరేషన్' అన్నారు. అత్యాధునిక వ్యాపార విధానాలు అవలంబించడం, పర్యావరణహిత కార్యక్రమాలను ప్రోత్సహించడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను మెరుగుపరచడం తదితర అంశాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార ప్రపంచంలో మహిళా పారిశ్రామికవేత్తల ఎదుగుదల, విజయానికి మార్గం సుగమం చేస్తుందన్నారు. ఈ సదస్సులో పాల్గొనేవారు ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్‌పై విలువైన సమాచారం పొందడంతో పాటు వ్యూహాత్మక నెట్‌వర్కింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రాక్టికల్ బిజినెస్ వ్యూహాలు తెలుసుకునేందుకు కీలక ప్రసంగాలు, ఇంటరాక్టివ్ ప్యానెల్ చర్చలు, హ్యాండ్-ఆన్ వర్క్‌షాప్‌లు కలవన్నారు. ఈ సదస్సు లక్ష్యం మహిళా పారిశ్రామిక వేత్తలకు తమ వ్యాపారాలను ప్రదర్శించేందుకు, భాగస్వామ్యాలను కలుపుకోవడానికి, వివిధ రంగాల నిపుణుల నుంచి విలువైన సూచనలు పొందడానికి, స్థిరమైన వృద్ధిని కలిగించే దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నెలకొల్పడానికి వేదికను అందించడం అన్నారు. గ్లోబల్ మార్కెట్లో విజయం సాధించేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానాన్ని అభివృద్ధి చేసేందుకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెండు ప్రధాన ట్రాక్‌లు కలవన్నారు. కాన్ఫరెన్స్ ట్రాక్ ద్వారా పరిశ్రమ సంబంధిత విశ్లేషణలు ఉంటాయన్నారు. బీ2బీ ఎక్స్‌పో ట్రాక్ ద్వారా ప్రత్యక్ష వ్యాపార పరస్పర చర్యలు, భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కలదన్నారు.

# ఆర్‌టిసి కాలనీలో ఘనంగా శివ పార్వతుల కల్యాణ మహోత్సవం

- పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



ఫరూక్నగర్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి)

షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ టిసి కాలనీ లో ఏర్పాటు చేరిన శివ పార్వతుల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు,దేవస్థాన కమిటీ వారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి సత్కరించిన తర్వాత శివపార్వతుల కళ్యాణ మహోత్సవ సందర్భంగా జరుగు అనేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్సీ పాల్గొని కళ్యాణ ఉత్సవ పూజా కార్యక్రమాలలో కడు భక్తిశ్రద్ధల తో కార్యక్రమాన్ని తిలకించి ఆనంద పరవశులయ్యారు. కళ్యాణ మహోత్సవ అనంతరం వీరశైవ వేద పురోహితులచే తీర్థప్రసాద ఆశీర్వచనాలు అందుకున్నారు. కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ ముల్లోకాలను ఏలే ముక్కంటి, ఏడేడు లోకాలను ఏలే జగన్మాత పార్వతీదేవి కళ్యాణ మహోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ మనశ్శాంతితో పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని, ఆర్థిక సంపదలతో తులతూగాలని, ఇలాంటి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలతో ప్రజలందరి మధ్య సఖ్యతతో కూడిన భక్తి భావం పెరగాలని అందరూ క్షేమంగా ఉండేలా ఆ ఆది దంపతుల దీవెనలు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శాంతమ్మ సుధీర్, 8 వార్డు ప్రెసిడెంట్ బిక్షపతి, విష్ణుమూర్తి ,శేఖర్ నవనీత్నాథ్, నారాయణ రెడ్డి,కేపీ చారీ, మురళీ గౌడ్ అంబటిశేఖర్, విజయ, కృష్ణవేణి, పద్మమ్మ, జగదీష్ పరమేష్, నారాయణ రెడ్డి, రమేష్, శరణయ్య, చంద్రశేఖరప్ప, బాల బ్రహ్మ చారీ, జగదీష్,బాబ్లు, కాటా సుధీర్,రఘు

# మార్షల్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన పర్వేద విద్యార్థిని విజ్ఞశ్రీ

చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):

4 వ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్నాయి. ఈ పోటీలో నాలుగు దేశాలు ఇండియా, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ పాల్గొన్నాయి.తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద గ్రామానికి చెందిన శ్రీధర్ కూతురు విజ్ఞశ్రీ బంగారు పథకాన్ని సాధించింది. పర్వేద గ్రామానికి చెందిన అమ్మాయి గోల్డ్ మెడల్ సాధించినందుకు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విజ్ఞశ్రీ మరెన్నో విజయాలను సాధించాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుకున్నారు.

# భక్తులకు కొంగుబంగారం జీవన్గి 39వ శ్రీ మాదేవ లింగేశ్వర దేవస్థాన ఉత్సవాలు

- నేటి నుంచి జీవన్గి శ్రీ మహా దేవాలింగేశ్వర జాతర
- కలర్ఫుల్ రంగులతో లైటింగ్స్‌తో ముస్తాబైన దేవాలయం
- కోరికలు తీర్చే శ్రీ మహాదేవప్ప
- ఆకర్షనీయమైన కలశం వేలము, కుస్తీ పోటీలు
- భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ వారు

బషీరాబాద్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి

పరమశివుడు తన భక్తులను అనుగ్రహించడానికి ముక్తి మార్గంలో నడిపించడానికి ఇచ్చినా అవకాశమే మహాశివరాత్రి జీవన్గి కాగ్నా నది ఒడ్డున వెలసిన భక్తులకు కొంగుబంగార మైనటువంటి శ్రీ మహాదేవలింగేశ్వర జాతర ఉత్సవాలు, వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి, నీళ్లపల్లి దక్షిణ కాశీగా పేరుగాంచిన ఏకంబి రామలింగేశ్వర దేవాలయంలో, నవాంద్గీ సంగమేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినంన సందర్భంగా ఆలయాలు రంగులతో సుందరంగా కలర్ఫుల్ లైటింగ్స్ తో ఆకర్షణీయంగా తయారైనై వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఆలయ కమిటీ వాళ్లు అన్ని ఏర్పాట్లు చేశారు, మహాశివరాత్రి పేరు గంచిన జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర మహోత్సవాలు మంగళవారం నుండి ప్రారంభం కానున్నాయి నాలుగు రోజులపాటు మహా వేడుకలు స్థానిక ప్రజలతో పాటు పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి వేల మంది భక్తులు తరలి రావడంతో అందుకు ఆలయ కమిటీ తగిన ఏర్పాటు చేయడం జరిగింది.

**జీవన్గిలో జాతర ఉత్సవాల కార్యక్రమాలు**

25వ తారీకున మంగళవారం రోజు నవగ్రహ పూజ, నవగ్రహ హెూమం, మంటప దేవత పూజ, వెండి పల్లకి సేవ 26వ తారీకున బుధవారం రోజు ఏకాదశి రుద్రాభిషేకం, శివ పూరణ కథ కాలక్షేపం, తెల్లవారు జామున 5గంటలకు శివ భక్తులచే శివచార్యులచే, అగ్నిగుండం మహోత్సవం,27వ తారీకు గురువారం రోజు మధ్యాహ్నం 3:15 నిమిషాలకు శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణోత్సవం తదుపరి






స్వామివార్ల రథోత్సవం (తేరు) ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం 28వ శుక్రవారం రోజు అభిషేకులు నిర్వహించినటువంటి కలశం వేలం ఉంటుంది , కుస్తీ పట్ల -ఆట, ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ వారు తెలిపారు, మరియు తాండూర్ ఆర్టీసీ డిపో నుండి జీవన్గి జాతరకు నాలుగు రోజులు జరిగే ఉత్సవాల సందర్భంగా ప్రతి గంటకు స్పెషల్ బస్సులు కలవు.

**జీవన్గి జాతర ఉత్సవాల్లో కుస్తీ పోటీలు ప్రత్యేకత**

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గిలో మహాశివరాత్రి సందర్భంగా కుస్తీ పోటీలకు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతం వివిధ గ్రామాల నుండి కుస్తీ పైల్వాన్ వస్తూ ఉంటారు, ఈ కుస్తీ పోటీలకు ప్రత్యేకత ఉంది సుమారుగా 200 మందిపైగా కుస్తీ వీరులు పాల్గొంటారు. ఫైనల్ గెల్పొందిన వారికి ఆలయ కమిటీ వారు తగిన పారితోషకం బహుమతి ప్రధానం చేస్తారు.

# పాలెం వ్యవసాయ కళాశాలలో పిఎం కిసాన్ నిధుల విడుదల



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిజినపల్లి మండల పరిధిలోని పాలెం వ్యవసాయ క్షేత్రంలో రైతు సోదరులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీఎం కిసాన్ 19వ విడత డబ్బులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీహార్‌లోని భగల్పూర్ నుండి విడుదల చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న పిఎం కిసాన్ నిధులను ఏ విధంగా వాడుకుంటున్నారని రైతులను అడిగి అడిగి తెలుసుకున్నారు.



బిజినపల్లి మండలం మమ్మయపల్లి గ్రామానికి చెందిన రైతు తమ్మిడి లక్ష్మయ్య మాట్లాడుతూ 2019 నుండి ఇప్పటివరకు 18 విడుదల పీఎం కిసాన్ డబ్బులు పద్దాయని పంటలకు ఎరువులు, పురుగు మందులు కొనడానికి పి.ఎం కిసాన్ ను వినియోగించుకుంటున్నామని సంతృప్తి వ్యక్తం చేసాడు. అనంతరం అధికారులు రైతు లక్ష్మయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ అధికారులు, వివిధ గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు.

# వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:

వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు ఆదేశించారు. నారాయణపేట జిల్లా లో రానున్న వేసవిలో డిమాండ్ కు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయిలని స్థానిక జిల్లా కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు.సోమవారం నారాయణపేట విద్యుత్ శాఖ ఎస్.ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో విద్యుత్ ఎంత



వినియోగం ఉంది. దానికి తగ్గట్లు శాఖ పరంగా తీసుకుంటున్న చర్యల పై వివరాలను స్థానిక ఎస్. ఈ సంజీవరెడ్డి కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో ఆపరేషన్ డిఈ.డి.ఎల్. నర్సింహా రావు,డిఈ. శ్రీనివాస్, డిఈటి. జీతేందర్, ఏడి శ్రీనివాస్, ఏఈ లు ఉన్నారు.

# 10 లక్షల ఎంపీ నిధులతో మొరంగపల్లిలో శివాలయం నుండి రోడ్డు సీసీ పనులు ప్రారంభం

- సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులుబిజెపి గ్రామ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్ కి అభినందనలు



మోమిన్ పేట్ ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి)

వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో సోమవారం నాడు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు రోడ్లు వేయడం ద్వారా గ్రామం అభివృద్ధికి బాటలు వేశారని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక కన్వీనర్ రఘునాథ్ రెడ్డి. గ్రామ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్. బొంతి మల్లేశం. మాచ గౌని నాగరాజు. పెద్ద గొల్ల లక్ష్మయ్య . మాచగోని శంకర్ తదితరుల పాల్గొన్నారు

# భార్యను వేధించిన కేసులో భర్త రిమాండ్ కు తరలింపు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి24:

నారాయణపేట జిల్లా మద్దూరు మండలం హన్మే నాయక్ తండా కు చెందిన భాస్కర్ నాయక్ తాగుడుకు బాని సై ఎలాంటి పని చేయకుండా తన భార్యను అదనపు కట్నం తీసుకురావాలని శారీరకంగా మాన సికంగా వేధిస్తూ తేదీ. 28.01.2025 నాడు మద్యం తాగి వచ్చి కట్టెతో కొట్టగా ఆమె కుడి చేతికి మరియు ఇతర శరీర భాగాలకు గాయా లైనాయి, భార్య దేవి భాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది, వీరికి ఇద్దరు మగ ఒక ఆడ సంతానం కలరు, ఇట్టి కేసులో నిందితుడు అయిన భాస్కర్ నాయక్ ను రిమాండ్ నిమిత్తం కోస్గి కోర్టు నందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ 12 రోజులు రిమాండ్ విధించినారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంబడే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:

నారాయణపేట జిల్లాలో ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బెంషాలం ఆర్. డి. ఓ. రాంచందర్, ఎ. ఓ. జయసుధ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తోబుటువులను మోసం చేసి అక్రమ రిజిస్ట్రేషన్

**-రిజిస్ట్రేషన్ రద్దు చేయాలంటూ సబ్ కలెక్టర్ ఫిర్యాదు**



**తాండూర్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :**

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామానికి చెందిన ఓవ్యక్తి తన తోబుట్టువులను కాదని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుందని తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామ వాసి అయిన పల్లె మాణిక్యమ్మ సోమవారం రోజు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమే విలేకరులతో మాట్లాడుతూ కోటబాస్పల్లి గ్రామానికి చెందిన పెద్ద కురువ లక్ష్మప్ప, జర్నమ్మ దంపతులకు ముగ్గురు (ఆడ) సంతానం. మగసంతానం లేకపోవడంతో చిన్న కూతురు అయినా సైదమను అదే గ్రామంలో వారసురాలిగా ఉండాలని కుటుంబ పెద్దల ఒప్పందం ప్రకారం వేరే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిపించారు. మిగతా ఇద్దరి కూతుర్లను ఇతర గ్రామాలు పెద్ద కూతురు అంజిమ్మను వివాహం జరిపించినట్లు చెప్పారు. రెండవ కూతురు పల్లె మాణిక్యమ్మ ను గౌతాపూర్‌కు చెందిన వ్యక్తితో వివాహం జరిపించారు. తల్లిదండ్రుల పేరుపై ఉన్న మూడెకరాల రెండు గుంటల పట్టా భూమిని తాండూరు తహసిల్దార్ కార్యాలయంలో తోబుట్టువులు ఎవరికి చెప్పకుండా కనీస సమాచారం కూడ ఇవ్వకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుందని రెండవ కూతురు అయినా పల్లె మాణిక్యమ్మ తరపున తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అట్టి అక్రమ రిజిస్ట్రేషన్ ను వెంటనే రద్దుచేసి ముగ్గురు తోబుట్టువులకు న్యాయం చేయాలని కోరారు.

## ఆర్థిక ఫలితాలు ప్రకటించిన గ్లోబ్ టెక్స్ టైల్స్

Globe Textiles
( India ) Ltd.
Superior Quality

**ముషీరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :**

టెక్స్ టైల్ రంగంలో అగ్రగామి సంస్థ గ్లోబ్ టెక్స్ టైల్స్ గత డిసెంబర్ 31తో ముగిసిన మూడో త్రైమాసికం, తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను విడుదల చేసినట్లు గ్లోబ్ టెక్స్ టైల్స్ చైర్మన్, ఎండీ భావిక్ పారిఖ్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆదాయం, నికర లాభంలో ఆకట్టుకునే వృద్ధిని కంపెనీ నమోదు చేసిందన్నారు. గత త్రైమాసికంలో ఆదాయం రూ.10,367.19 లక్షల నుండి 46.2 శాతం పెరిగి రూ.15,159.21 లక్షలకు చేరుకుందన్నారు. నికర లాభం రూ.189.55 లక్షల నుంచి 53.7 శాతం పెరిగి రూ.291.42 లక్షలకు చేరిందన్నారు. తొమ్మిది నెలల్లో ఆదాయం 20.8 శాతం పెరిగి రూ.35,095.74 లక్షల నుంచి రూ.42,397.79 లక్షలకు పెరిగిందన్నారు. నికర లాభం 56.6 శాతం పెరిగి రూ.943.55 లక్షలకు చేరడం కంపెనీ స్థిరమైన వృద్ధి వేగాన్ని ఎత్తిచూపిందన్నారు.

# జిల్లాలో మహిళా సంఘాలు బలోపేతం కావాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**- సిఆర్పిలతో సమీక్ష సమావేశం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:**

నారాయణపేట జిల్లాలో పొదుపు సంఘాలు కాపాడుకుంటే బ్యాంకు రుణాలు చెల్లించడం తోపాటు కుటుంబం ఆర్థికంగా నిల దొక్కుకుంటుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం సింగారంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో జిల్లా గ్రామీణంభిరుద్ది సంస్థ సెర్ప్ నారాయణపేట జిల్లా మహిళా సంఘాల సిఆర్పి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ సంఘాలు పొదుపు అలవర్చుకొని సంఘాలను విస్తరించుకోవాలన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాలు బలోపేతం కావాలని తెలిపారు. భూత్పూర్ గ్రామ సంఘంలో 16 సంవత్సరాలుగా శకుంతల పనిచేస్తూ కూడా పనిచేసే పొదుపు కట్టిస్తున్నదని తెలిపారు. బయట వ్యక్తులకు ఐదు రూపాయలు వడ్డీకి డబ్బులు ఇస్తూ సంఘాన్ని అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. సిఆర్పిలు కొత్త సంఘాలను తయారు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి ఐదు సంఘాలు బాధ్యత ఉంటుందని క్యాలెండర్ ప్రకారం నడుచుకోవాలన్నారు. కర్ణాటక శివారు గ్రామాలైన గురజాలలో భాషా సమస్య ఉందని సంఘాలు బాగా నడిపిన రికార్డులు రాయలేని పరిస్థితిలో ఉంటారని సిఆర్పిలు కలెక్టర్కు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ సిఆర్పిలు బుక్ కీపర్లు తెలుగులో రాయించడానికి తగిన తర్ఫీదు ఇవ్వాలన్నారు. పొదుపు చేస్తారు కానీ రాయడం రాదని వారికి తెలుగు పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత సిఆర్పిలపై ఉందని తెలిపారు. ఎల్లంపల్లి గ్రామ సంఘంలో ఒక రూపాయి కూడా లేదని అట్టి వాటిపై పరిశీలించాలన్నారు. మరో సిఆర్పి బాబమ్మ మాట్లాడుతూ భాష సమస్య ఉందనీ అట్టి సమస్యను అధిగమిస్తామని తెలిపారు. ఇంకా అనేక సమస్యలపై సీఆర్పీలు వారి సమస్యలు వివరించారు. ఈ సమావేశంలో డి. ఆర్. డి. ఓ. మొఘలాప్ప,అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదాయం 27 లక్షల 12 వేలు





**- మడిగల దుకాణాల టెండర్లు వాయిదా**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 24**

కౌడిపల్లి మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదాయం 27 లక్షల 12 వేల రూపాయలు రావడం జరిగిందని ఈవో రంగారావు తెలిపారు వివరాల్లోకెళ్తే దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద మార్చి ఒకటి 2025 నుండి 28 ఫిబ్రవరి 2026 వరకు కొబ్బరికాయలు టెంట్ హౌస్ వేలం వేయగా కొబ్బరికాయల దుకాణం తునికి గ్రామానికి చెందిన కుమార్ 18 లక్షల 30 వేల రూపాయల వరకు అత్యధికంగా పాట పాడి కైవసం చేసుకున్నాడు టెంట్ హౌస్ వేలంపాట వేయగా నర్సాపూర్ కు చెందిన పద్మనామం ఎనిమిది లక్షల 45 వేల రూపాయల వరకు పాట పాడి కైవసం చేసుకున్నాడు అదేవిధంగా వెహికల్ పార్కింగ్ 16 మార్చి 2025 నుండి 20 మార్చి 2025 వరకు ఐదు రోజులకు గాను వేలంపాట వేయగా తునికి గ్రామానికి చెందిన కొన్నాల ప్రవీణ్ 37 వేల రూపాయల వరకు పాట పాడి కైవసం చేసుకున్నాడు నాలుగు దుకాణాలకు గాను టెండర్లు పిలవగా డిపాజిట్ దారులు ముందుకు రాకపోవడంతో నాలుగు దుకాణాలు వాయిదా వేశారు నాలుగు దుకాణాల టెండర్లు జరుగు తేదీని త్వరలోనే ప్రకటిస్తామని ఈవో రంగారావు తెలిపారు అనంతరం ఈవో రంగారావు మాట్లాడుతూ టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయం అమ్మవారి అకౌంట్లో జమ చేసి ఆలయం అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరుగుతుందని ఈవో రంగారావు తెలిపారు కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, రామకృష్ణ, ఆలయం మాజీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, మల్లేశం, సాయ గౌడ్, గ్రామ ప్రముఖులు సాయిలు, కొండల్ రెడ్డి, మాణిక్య రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ప్రభు చారి మధు గౌడ్, ప్రవీణ్ గౌడ్, రహీం, మహేందర్ రెడ్డి, నర్సా గౌడ్ ,సాయిలు, గ్రామ ప్రముఖులు పెద్దలు చిన్నలు పాల్గొన్నారు.

# ఖాజాపూర్ రైతులు రేపు పంట పొలాల బకాయి బిల్లు చెల్లించాల్సింది

**సిర్గాపూర్ ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ రైతులు వ్యవసాయ పంట పొలాల బకాయి విద్యుత్ బిల్లును మంగళవారం నాడు చెల్లవాల్సిందిగా విద్యుత్ అధికారిని ఏఈ పత్రిక ప్రకటనలో కోరారు. ఒకవేళ విద్యుత్ బకాయి బిల్లు ఎవరైనా చెల్లించకపోతే వారి పంట పొలాల వద్ద బోర్లా కలెక్షన్ ను తొలిగించబడుతుందని విద్యుత్ అధికారిని సూచించారు. ఖాజాపూర్ గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు బిల్లు కట్టి విద్యుత్ అధికారులకు సహకరించాల్సిందిగా లైన్మెన్ ఖాజామియా కోరారు.



## పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**- డిఆర్ డిఓ పిడి శ్రీనివాసరావు**



మెదక్ (ప్రజాజ్యోతి )

పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని , డిఆర్‌డిఓపిడి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో 118 ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించాల్సి ఉండగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో 65 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఓటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను నోడల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ నవీన్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధే ధ్యేయంగా పని చేద్దాం



సిద్దిపేట ప్రజాజ్యోతి :

సిద్దిపేట జిల్లా అభివృద్ధే ధ్యేయంగా పని చేద్దామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్‌ను జనసేన నాయకుడు మురాక్కర్ సాయికుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు

చేర్యాల ప్రజా జ్యోతి :

గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ తో మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రంలో ఉన్న కిరాణా షాపులు, హొటల్స్ ఇతర అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్, 1908 లేదా సిద్దిపేట రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఏఎస్ఐ విజయ్ కుమార్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు అజయ్ కుమార్, శ్యామ్ సుందర్ రావు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టన్నెల్లో చిక్కుకున్న వారి గుర్తించేందుకు స్లీపర్ డాగ్‌ల సేవలు

**- దెబ్బతిన్న కన్వర్ కు మరమ్మత్తులు**

**- వర్టికల్ డ్రిల్లింగ్ ప్రతిపాదనకు సృష్టి**

**- నేడు ఉదయం నుండి సంఘటన స్థలంలో పరిస్థితులను స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి కోమటిరెడ్డి**

**- మంత్రి కోమటిరెడ్డి, విపత్తుల ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తో సమీక్ష సమావేశం**

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి ప్రతినిధి)

టన్నెల్లో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకోవడానికి స్లీపర్ డాగ్‌ల సేవలనువినియోగించుకోనున్నట్లు సంబంధిత అధికారులు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పేర్కొన్నారు. SLBC దోమలపెంట వద్ద జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ, నేవీ, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగ లకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటివరకు ఏడు సార్లు టన్నెల్ లో తనిఖీలు నిర్వహించాయి. వీరి బృందంలో దాదాపు 584 నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాకండ్ లో జరిగిన విపత్తులలో ఈ బృందాలు రెస్క్యూ ఆపరేషనలను సమర్థవంతంగా నిర్వహించాయి. వీరితోపాటు 14 మంది ర్యాట్ ( ర్యాట్ హోల్ టీమ్)మైనర్స్ ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితోపాటు , టన్నెల్ లో ఉన్న వారి ఆచూకి తెలుసుకునేందుకు స్నిఫ్ఫర్ డాగ్స్ లను కూడా రప్పించారు.అయితే, నీరు ఉన్నందున ఈ స్నిఫ్ఫర్ డాగ్స్ లోపలికి వెళ్లలేక పోయాయి. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వేయర్ బెల్ట్ కు మరమ్మత్తులు చేపట్టారు. కాగా, టన్నెల్ లోపలికి పై నుండి రంధ్రం చేసి లోపలికి వెళ్ళాలన్న (వర్టికల్ డ్రిల్లింగ్ ) ప్రతిపాదనను తోసిపుచ్చారు.5 గ్యాస్ కట్టింగ్ మిషన్లు రేయిం, పగల్లు పని చేస్తున్నాయి. కాగా సోమవారం టన్నెల్ లో సహాయ కార్యక్రమాలను రాష్ట్ర రోడ్లు,



భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉదయం నుండి దోమల పెంట ప్రాజెక్టు సైట్‌లో ఉండి పర్యవేక్షిస్తున్నారు. నేడు సాయంత్రం జెపి కార్యాలయంలో సహాయ కార్యక్రమాలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , స్థానిక ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ, హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఆర్మీ, నేవీ ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, నవయుగ, జెపి సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం విలేకరులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, టన్నెల్ లో చిక్కుకున్నవారిని వెలికితీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికీ వారు సజీవంగా ఉన్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు. టన్నెల్ లో చిక్కుకున్న ఒక అధికారి మొబైల్ ఫోన్ రింగ్ అయిందని, దాని ప్రకారం సిగ్నల్ తో వారి లొకేషన్ గుర్తించామన్నారు. సొరంగంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులు హైడ్రా కమిషనర్ రంగనాథన్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి పట్టభద్రుల ఎన్నికల్లో మేధావులు ఆలోచించి ఓటు వేయండి



**- న్యాయవాదులకు ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ కోసం కృషి చేస్తా**

**- మీ అందరి కృషి, సహకారంతోనే ఎమ్మెల్యేగా గెలుపొందాను**

**- న్యాయవాదుల ఇండ్ల స్థలాలు, భవన నిర్మాణం కొరకు కృషి చేస్తా**

**- అభివృద్ధిని చూసి పూట్యూరి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి**

**- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

మెదక్ (ప్రజాజ్యోతి )

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 14 నెలల్లోనే చేసిన అభివృద్ధి మీరందరు చూస్తున్నారని 14 నెలల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయిన తరువాత వచ్చిన ఎన్నికలు ఎమ్మెల్సీ ఎన్నికలు కావడం ఈ ఎన్నికలు ఎంతగానో కీలకంగా కానున్నాయని ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి పట్టభద్రుల ఎన్నికల్లో మేధావులు ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు.




సోమవారం మెదక్ కోర్ట్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయవాదులకు ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ కోసం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతానని ఆయన పేర్కొన్నారు. అందరి కృషి, సహకారంతోనే నేను ఎమ్మెల్యేగా గెలుపొందానని, గెలుపొందిన 14 నెలల్లోనే మెదక్ జిల్లాకు మెడికల్ కళాశాలను, నర్సింగ్ కళాశాలతో పాటు ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి కొరకు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. అంతే కాకుండా న్యాయవాదుల ఇండ్ల స్థలాలు, న్యాయవాదుల సముదాయ భవనం నిర్మాణం కొరకు కృషి చేస్తానని ఆయన హామినిచ్చారు. ఈ నెల 27న జగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీరందరూ మొదటి ప్రాధాన్యత ఓటుగా రెండవ నెంబర్ అయినటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్యూరి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, సెక్రెటరీ శ్రీపతి రావు, సీనియర్ న్యాయవాదులు పోచయ్య, రవీందర్, న్యాయవాదులు జీవన్ రావు, బాలయ్య, లక్ష్మణ్ కుమార్, గణేశ్, చిరంజీవి, శ్రీనివాస్ శోభన్ గౌడ్, ఫజల్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి, పరుశురాం గౌడ్, శేరి మహేందర్ రెడ్డి, హాఫీజ్ మోల్సాబ్, శంకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం చెక్కులు అందజేసిన కలెక్టర్

**కొడంగల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ :**

పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన రైతులకు నష్ట పరిహార చెక్కులను తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ. భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నష్ట పరిహారం పొందిన రైతులు తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. దుద్యాల మండలం, హకీంపేటలో 93.16 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్కుకు 62 మంది రైతులు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహార చెక్కులను



అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, టీజీఐఐసి జోనల్ మేనేజర్ ఓవిటి శారద, అసిస్టెంట్ జాయిన్ మేనేజర్ అజీమా సుల్తానా, గ్రంథాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, దుద్యాల తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కు మెమోరండం అందించిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**కొడంగల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ :**

జిల్లాలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా వున్నాయని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు ఎండి. షఫీ, రామ్ చందర్, సంజీవ్, వెంకట్ రామ్ రెడ్డి లు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కు సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో మెమోరండం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి పెండింగ్‌లో పెడుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని, ఇండ్ల స్థలాలపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలన్నారు. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనట్లయితే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలని, ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ స్కీమ్‌ను అమలు చేయాలన్నారు. జర్నలిస్టుల కాంట్రిబ్యూషన్‌ను ప్రభుత్వమే భరించాలని, ప్రైవేటు, కార్పొరేట్ దవాఖానల్లో అమలయ్యేలా చొరవ



తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్త అక్రెడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని ఆరోపించారు. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంప్యానల్ మెంట్‌లో చేర్చాలన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఏటా అవార్డులను ప్రకటించాలన్నారు, ఈ కార్యక్రమంలో హఫీజ్. రవికుమార్. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు తగిన వాటాను ఇవ్వాలి.. మందకృష్ణ మాదిగ

**సికింద్రాబాద్ /కంటోంమ్మెంట్ 24 (ప్రజా జ్యోతి ).**

అన్ని కులాలకు న్యాయం జరిగేలా శాస్త్రీయంగా వర్గీకరణ చేయాలి. సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిత్యం నిలబడుతాం అని అందరికీ న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణను మాలలు మినహా ఎస్సీలలో మిగితా 58 కులాలు కోరుతున్నాయని అన్నారు. లక్షల డప్పుల ఉద్యమ ప్రభావంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఆగమేఘాల మీద శాసనసభలో ఆమోదించిందని అన్నారు. అయితే జస్టిస్ షమీమ్ అక్తర్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఏ మాత్రం శాస్త్రీయత గానీ, హేతుబద్ధత గానీ పాటించలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నివేదికను పూర్తిగా అధ్యయనం చేయకుండానే ఆమోదించిందని అన్నారు. మాదిగల జనాభాను పరిగణనలోకి తీసుకున్నా లేదా వెనుకబాటుతనం ఆధారంగా తీసుకున్నా 12% రిజర్వేషన్లు రావాలని అన్నారు. తప్పులను లోపాలను సవరించాలని అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు .ముఖ్యమంత్రి మా విజ్ఞప్తి మేరకు కమిషన్ గడువు పొడగించారని ,అదే స్ఫూర్తితో అన్ని కులాల ఆకాంక్షల్ని పరిగణలోకి తీసుకుని న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని కేవలం మాదిగల కోసం మాత్రమే నడుపలేదని అన్ని కులాలకు రిజర్వేషన్ ఫలాలు లభించేలా చేయడమే మా లక్ష్యం అని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదటి నుండి సామాజిక న్యాయానికి , సమానత్వానికి కట్టుబడి ఉందని దాని ప్రకారమే ఎస్సీ వర్గీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రిజర్వేషన్ల




కేటాయింపులు , కులాల కూర్పు నిర్దిష్టంగా, హేతుబద్ధంగా చేయాలని పేర్కొన్నారు . రాష్ట్ర ప్రభుత్వం అందరికీ న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చేసేంత వరకు మాదిగ జాతి అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లోకి అన్ని విషయాలను వివరంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మనకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ అధ్యక్షత వహించగా మాజీ పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత, బిసి నేత డా. పృథ్వీరాజ్ యాదవ్ ,సయ్యద్ ఇస్మాయిల్ , హోలియా దాసరి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ ,సీనియర్ నాయకులు జానకి రామయ్య,వేల్పుల సూరన్న , ఇంజం వెంకటస్వామి , రాగటి సత్యం , బొర్ర బిక్షపతి మాదిగ, ఇటిక శ్రీకృష్ణ మాదిగ ,అజిత్ కళ్యాణ్ వాల్మీకి, కళా నేతలు మిట్టపల్లి సురేందర్, మచ్చ దేవేందర్, రామంచ భరత్, హైదరాబాద్ జిల్లా నేతలు టీవి నరసింహ, డప్పు మల్లికార్జున్ మాదిగ ,VS రాజు, వెలుపుల విష్ణు మాదిగ,మునిరతి అరుణ్ మాదిగ,MSF జాతీయ అధికార ప్రతినిధి సోమశేఖర్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు మహిళా దినోత్సవంగా జీవితాన్ని అనుభవించాలి



**సనత్ నగర్, ఫిభ్రవరి 24 (ప్రజాజ్యోతి) :**

ఫ్యాషన్ ప్రియుల కోసం లేటెస్ట్ ట్రెండ్స్ తో అతి తక్కువ ధరలతో విరజ ఫ్రిల్స్ ఉమెన్స్ వెర్ స్టోర్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక డిస్కౌంట్ మార్చి 08 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు ఆఫర్లతో నూతన షో రూమ్ ను సోమవారం మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత 2025 మిసెస్ మిథాలి అగర్వాల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథాలి అగర్వాల్ మాట్లాడుతూ విరజ ఫ్రిల్స్ సరి కొత్త ఉమెన్స్ వెర్ ఫ్యాషన్ స్టోర్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇక్కడ ఉమెన్స్ వెర్ అన్ని ట్రేండీ కలెక్షన్స్ ఉన్నాయని, లేటెస్ట్ వస్త్రాలను అతి తక్కువ ధర ఇంత మంచి కలెక్షన్స్ పొందొచ్చు అని తెలిపారు. రీసెంట్ గా మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత పొందడం చాలా సంతోషం గా ఉందన్నారు. సెప్టెంబర్ లో జరిగే మిసెస్ ఇండియా ఫ్యాషన్‌లో పాల్గొటున్నానని అక్కడ విజయం సాధించడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. అనంతరం విరజ ఫ్రిల్స్ నిర్వహకులు అనుషా నామా,రాకేశ్ బాబు పాంటగానిలు మాట్లాడుతూ ఈ స్టోర్ స్మార్ట్ క్యాజువల్స్, బిజినెస్ క్యాజువల్ లతో మహిళల సరికొత్త స్టయిల్ కోసం లేటెస్ట్ ట్రేడింగ్ కలక్షన్స్ అందిస్తుందన్నారు. ఉమెన్స్ వెర్ లో అన్ని రకాలుగా నైట్ వెర్, డైలీ డ్రెస్, చిన్న పిల్లలు కోసం యువ కస్టమర్ల కోసం అధునాతన సౌకర్యవంతమైన దుస్తులును అందిస్తున్నాము అని తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి**



**కొల్చారం (ప్రజాజ్యోతి)**

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లుగారి శ్రీనివాస రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని పోతంశెట్టిపల్లి టీ టైమ్ వద్ద బిఆర్ఎస్ ఐకాన్ యూత్ నాయకులు రవితేజ రెడ్డికి పట్ట భద్రులకు కరపత్రం అందజేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల పై పోరాడాటానికే కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.

## బైరి శంకర్ ముదిరాజ్ కి సన్మానం



నంగునూర్ ప్రజాజ్యోతి :

సిద్దిపేట జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడుగా నియమించిన బడిన బైరి శంకర్ ముదిరాజ్ కి ప్రమాణ స్వీకారం సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు. తెలిపారు నంగునూరు మండల బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి.

## ప్రతిక్షణం ప్రజా సేవ కోసం పాటుపడుతా కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజక వర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. ప్రతిక్షణం ప్రజా సేవ,ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతా అన్నారు. నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు ,ప్రజా ప్రతినిధులు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 22 ఫిర్యాదులు

గద్వాల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు .కాగా,అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన నందీశ్వర మహాక్షేత్రం



**– రేపటి నుంచి మూడు రోజులు ఉత్సవ కార్యక్రమాలు**

యాచారం, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నందివనపర్తిలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ నందీశ్వర మహాక్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఏడు అడుగుల మహానంది శివలింగం అమ్మవారి విగ్రహాలు ఎంతో ఆకర్షణీయంగా అలంకరించి శివరాత్రి ఉత్సవాలకు ఆలయం ముస్తాబవుతుంది. అత్యంత కళాత్మకమైన నంది విగ్రహం నందివనపర్తిలో కొలువై ఉండడంతో మండలంలోని గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో ఉత్సవాలకు, జాతరకు తరలివస్తారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలతో మూడు రోజులపాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ క్షేత్రం అతి పురాతనమైనది. శివలింగము, నందీశ్వరుడు, హనుమాన్, కుమార్ స్వామి, వినాయకుడు, మహాకాళి, నాగాదేవతలు, ప్రభూతి విగ్రహ పరివేష్టితమై శ్రీశ్రీశ్రీనందీశ్వర మహా క్షేత్రంగా ప్రసిద్ధి గాంచినది. ఓ గోవు వ్యవసాయ క్షేత్రంలో మేతమేస్తున్న క్రమంలో కోపోద్రిక్తుడైన రైతు కర్రతో బాధించడంతో గోవు కాలు విరిగి గెంటుకుంటూ నందివనపర్తిలో నిలిచి లింగంగా మారిందని ఇక్కడ నిలిచిన నందిని నందీశ్వర మహా క్షేత్రంగా పిలవబడుతుందని పూర్వీకులు చెబుతుంటారు.



మూడు రోజులపాటు ఉత్సవాలు ఇలా ఈనెల 26న అఖండ దీపారాధనతో ప్రారంభమై మహాశివరాత్రి జాగారము, లింగోద్భవము, 27న అభిషేకాదులు, ప్రత్యేక పూజలు, అన్నదానము, శివపార్వతి కల్యాణ మహోత్సవం, 28న రథోత్సవం, అభిషేకాదులు, పార్వతీ దేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమా ర్చనలు, అష్టదిక్పాలక బలి, పూర్ణా హుతి, ముగింపు పూజ కార్య క్రమాలు జరగనున్నాయి. ఆలయ చరిత్ర. క్రీస్తు శకం 11వ శతాబ్దం అక్కన్న మాదన్నల కాలంనాటి నందీశ్వ రాలయమును అప్పటి ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కీర్తిశేషులు పల్లా నాగేందర్ రావు 1967లో పునఃనిర్నిర్మాణం ప్రారంభించి రెండున్నర మాసాల్లో అన్ని పనులు పూర్తి చేసి 1968 లో తొలి మహాశివరాత్రి జరిపించారు. దాదాపు 58 ఏళ్లుగా ఆయన వంశం వారే మహాశివరాత్రి ఉత్సవాలు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మూడు రోజులపాటు ఘనంగా ఉత్సవాలు, జాతర నందీశ్వర మహా క్షేత్రంలో శివరాత్రి ఉత్సవాలతో పాటు మూడు రోజులపాటు ఘనంగా జాతర నిర్వహిస్తాం. ఉత్సవాలకు చుట్టుపక్కల ప్రజలే కాకుండా తెలంగాణ జిల్లాల్లోని నలుమూలల నుంచి ఉత్సవాలకు, జాతరకు భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రానున్నారు. ఉత్సవాలకు తరలిరానున్న భక్తులకు, ప్రజలకు ఏ ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పల్ల జయేందర్ రావు అనువంశి ధర్మకర్త.

# రంజాన్ మాసంలో ముస్లింలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

**– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

**– మున్సిపాలిటీలలో కమిషనర్లు, గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు ఎంపీవో లు,ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షించాలి**

**– జిల్లా అధికారులతో కలెక్టర్ ఎస్పీల సమీక్ష.**

సంగారెడ్డి , ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ ఉపవాస దీక్షలు మార్చ్ 02, 2025 నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా ముస్లింలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మార్చ్ 02, 2025 నుండి రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , ఎస్పీ రూపేష్, ముస్లీమ్ మైనార్టీ పెద్దలు , జిల్లా అధికారుల తో కలిసి రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా ముస్లీమ్ మైనార్టీ పెద్దలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారికి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఈద్గాలు మసీదులు ఉన్న ప్రాంతాలలో వెంటనే శానిటేషన్ పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలు , పట్టణాలు లో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులు మిషన్ భగీరథ అధికారులు అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. పైప్ లైన్ లీకేజీలను గుర్తించి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లకు వెంటనే అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈద్గాలు, మసీదు లు ఉన్న ప్రాంతాలలో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన రకాల చర్యలు చేపట్టాలన్నారు. దోమలనివారణకు గ్రామాలు , పట్టణాలలో ఫాగింగ్ చేయాలనీ అన్నారు , తాగునీటి సమస్య ముందుగానే గుర్తించి పరిష్కరించాలని , పైపులైన్ మరమత్తులు ఉంటె అట్టి విషయాన్ని ప్రజలకు ముందుగా తెలియజేయాలని మిషన్ భగీరథ్ అధికారులను, మునిసిపల్ అధికారులను ఆదేశించారు . వంటగ్యాస్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరా సఖ అధికారులను ఆదేశించారు .ఈద్గాలు ,మసీదు ప్రాంతాలను శుభ్రపరచాలని రంజాన్ మాసంలో రాత్రి సమయాలలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు . పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవసరమైన నిఘా ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలో ఇఫ్తార్ విందులు జరిగే ప్రదేశాలలో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన పెద్ద డస్ట్ బిన్లను ఏర్పాటు చేసి వెంటనే చెత్తను తొలగించేలా మున్సిపల్ ,పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకొని శానిటేషన్ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు . ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగిన ప్రభుత్వం తరఫున అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ రూపేష్ , అదనపు ఎస్పీ సంజీవ్ రావు , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి దేవుజా, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా , ముస్లీమ్ మతపెద్దలు జిల్లాలోని ఆర్ డి ఓలు, వివిధ మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు , ఎంపీవోలు , జమైత్ ఉల్మ ప్రెసిడెంట్ ముఫ్తి అస్లాం సుల్తాన్ సాహెబ్ , శుభా నషా వా ఇషాత్ జమాతే ఇస్లామీ హింద్ ఇంచార్జ్ అథెర్ మొహియుద్దీన్ షాహిద్ సహాబ్ , ఇషాత్ జమాతే ఇస్లామీ సభ్యులు షేక్ మెహబూబ్ , నుమయిందా కౌన్సిలర్ – జనరల్ సెక్రిటర్ యాకూబ్ సాహెబ్ ,అబ్దుల్ మన్నన్, ముస్లీమ్ మైనార్టీ పెద్దల, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గోన్నారు .